యువకుడి దారుణ హత్య

బండ్లగూడ, మార్చి 5: ఓ యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. అత్తాపూర్ పోలీసుల కథనం ప్రకారం... చింతల్‌మెట్ చౌరస్తా ఎంఎం పహాడి పారా ఇమామ్ సమీపంలో మంగళవారం రాత్రి ఓ యువకుడు బైక్‌పై వెళ్తుండగా, గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో దాడిచేసి హతమార్చారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. పాత కక్షల నేపథ్యంలో హత్య జరిగి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. విషయం తెలుసుకున్న రాజేంద్ర నగర్ డీసీపీ శ్రీనివాస్ ఘటనా స్థలానికి చేరుకుని హత్యపై ఆరా తీశారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE CUM FAMILY COURT, MEDCHAL AND MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI.
O.S. No. 17 OF 2021
Between:
Deme Rekha Reddy and 2 others ...Plaintiffs
And
M/s Om Sree Builders and Developers and others ...Defendants
To,
All concerned
Sir/s,
Please take notice that my clients Deme Rekha Reddy and 2 others have filed the above matter against you and others, seeking to declare the plaintiffs are the owners of part of the plaint schedule A & B properties being legal heirs of Late Deme Mahender Reddy. As per the orders passed by the above Hon'ble Court, you are hereby directed to appear before the said court on 2/4/2024 at 10-30 AM in respect of the above said matter as otherwise, the matter will be decided in your absence.
(BY ORDER OF THE COURT)
G. VIJAYA BHASKAR, Advocate
#3-6-305/8, Avanthi Nagar Colony, Basheerbagh, Hyderabad - 500029.
Cell : 9848810605

నేడు స్టాండింగ్ కమిటీ సమావేశం

- 13 అంశాలపై చర్చ
- శానిటేషన్, ప్రకటనలపై హౌస్ కమిటీ ప్రకటన

సిటీబ్యూరో, మార్చి 5(నమస్తే తెలంగాణ): నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో బుధవారం (నేడు) స్టాండింగ్ కమిటీ సమావేశం జరగనున్నది. ఈ నెల 2న బీఆర్ఎస్ నుంచి 8 మంది, ఎంఐఎం తరపున ఏడుగురు కార్పొరేటర్లను స్టాండింగ్ కమిటీ సభ్యులు కొత్తగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలోనే ముందుగానే ఈ కమిటీ తొలి సమావేశం ఏర్పాటు చేసుకుంది. ఈ మేరకు స్టాండింగ్ కమిటీలో 13 అంశాలను ఎజెండాగా చేర్చారు. శానిటేషన్, ప్రకటనల విభాగాలపై హౌస్ కమిటీని ప్రకటించడంతో పాటు అత్యధికంగా సీఎస్ఆర్ పద్ధతిలో చెరువుల సుందరీకరణ, గ్రీనరీ, జంక్షన్ల అభివృద్ధిపై చర్చించి సభ్యులు ఆమోదించనున్నారు.

శానిటేషన్, ప్రకటనలపై హౌస్ కమిటీ ఇదే..

పారిశుధ్యం, అడ్వర్టయిజ్‌మెంట్ విభాగంలో అక్రమాలను నిగ్గు తేల్చేందుకు రెండు కమిటీలు వేశారు. ఒక్కో పార్టీ నుంచి ఇద్దరికి హౌస్ కమిటీలో స్థానం కల్పించారు. శానిటేషన్‌కు సంబంధించి చైర్ పర్సన్‌గా మేయర్ గద్వాల విజయలక్ష్మి, సభ్యులుగా బీఆర్ఎస్ నుంచి రావుల శేషగిరి, సామల హేమ, కాంగ్రెస్ తరపున ఎం.రజిత, వి.జగదీశ్వర్ గౌడ్, బీజేపీ నుంచి డాక్టర్ సురేఖ, శ్రవణ్, ఎంఐఎం సయ్యద్ సోహైల్ ఖాద్రి, డాక్టర్ ఆయేషా హుమేరలను నియమించారు. ఇక ప్రకటనల విభాగం సంబంధించి చైర్ పర్సన్‌గా మేయర్ గద్వాల విజయలక్ష్మి, సభ్యులుగా బీఆర్ఎస్ నుంచి సింధూ ఆదర్శ్‌రెడ్డి, మెట్టు శ్రవణ్ కుమార్ యాదవ్, కాంగ్రెస్ నుంచి దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, పి.విజయారెడ్డి, బీజేపీ నుంచి వంగ మధుసూదన్ రెడ్డి, కొప్పుల నర్సింహా రెడ్డి, ఎంఐఎం నుంచి సయ్యద్ మినహాజుద్దీన్, బి.జబీన్‌లను నియమించారు.

బాధిత కుటుంబాలకు బాసట

- సీవరేజి పనుల్లో చనిపోయిన మూడు కుటుంబాలకు ఆర్థిక సహాయం
- ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున చేయూత

సిటీబ్యూరో, మార్చి 5(నమస్తే తెలంగాణ): జియాగూడ బైపాస్ రోడ్డులో సీవరేజి నెట్‌వర్క్ పైపులైన్ నిర్మాణ పనులు జరుపుతుండగా ప్రమాదవశాత్తు మృతి చెందిన ముగ్గురు కార్మికులు శ్రీనివాస్, హనుమంతు, వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులకు ప్రభుత్వం బాసటగా నిలిచింది. ఆర్థికంగా సాయం అందించి ఆదుకుంది. జాతీయ సఫాయి కర్మాచారి చైర్ పర్సన్ ఎం.వెంకటేశన్ మంగళవారం హైదరాబాద్‌కు విచ్చేసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి వారితో మాట్లాడారు. ఈ మేరకు ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో బాధిత ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున మూడు కుటుంబాలకు రూ.30 లక్షలు విలువైన చెక్కులను తక్షణ సాయంగా జల మండలి ఎండీ సుదర్శన్‌రెడ్డితో కలిసి అందజేశారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుసరించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ తక్షణ సాయం అందజేశారు. అంతకు ముందు చైర్ పర్సన్ ఎం.వెంకటేశన్, ఎండీ ఉన్నతాధికారులతో కలిసి ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని సందర్శించి పరిశీలించారు. ఇందుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, సీజీఎం రఘు, మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ స్పేస్‌టెక్

స్టార్టప్ సపోర్టు-2024

సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ): అంతరిక్ష రంగానికి సంబంధించి స్టార్టప్ కార్యకలాపాలను నిర్వహిస్తున్న కంపెనీలను ప్రోత్సహించేందుకు టీ హబ్‌లో ఈనెల 14న ఇంటర్నేషనల్ స్పేస్‌టెక్ స్టార్టప్ సపోర్టు-2024 కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వివరాలకు (https://bit.ly/4bS2B Fk) ఈ లింకులో సంప్రదించాలని తెలిపారు.

మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్య

శేరిలింగంపల్లి, మార్చి 5: మహిళా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఆత్మహత్యకు పాల్పడింది. గచ్చిబౌలి ఎస్ఐ భాను ప్రసాద్ కథనం ప్రకారం... రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన ముద్దం విద్యశ్రీ (23) కొత్తగూడలోని ఓ పీజీ హాస్టల్‌లో ఉంటూ.. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నది. సోమవారం సాయంత్రం హాస్టల్‌లోని బాత్‌రూమ్‌కు వెళ్లి బయటకు రాలేదు. అనుమానం వచ్చి రూమ్‌మేట్స్ డోర్ ఓపెన్ చేసి చూడగా.. టవల్‌తో షవర్ రాడ్‌కు ఉరివేసుకొని అపస్మారక స్థితిలో ఉంది. వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి మృతి చెందింది. ఇటీవల ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌తో ఆమెకు పెళ్లి నిశ్చయమైంది. బుధవారం ప్రీ వెడ్డింగ్ షూటింగ్ ఉందని, ఆమెకు కాబోయే భర్త హాస్టల్ వద్దకు వచ్చి మాట్లాడి వెళ్లిన తరువాత ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు పేర్కొన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ప్రాణం మీదకు తెచ్చిన.. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం

పుట్‌బోర్డు పైనుంచి కింద పడిన మహిళకు తీవ్రగాయాలు

అల్లాపూర్, మార్చి 5: ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ ఓ మహిళ ప్రమాదవశాత్తు కిందపడింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. బోరబండ నివాసి వరలక్ష్మి మంగళవారం ఉదయం ఎర్రగడ్డలో పటాన్‌చెరు వెళ్తున్న 219 నంబర్ ఆర్టీసీ బస్సు ఎక్కింది. బస్సులో ప్రయాణికులు ఎక్కువగా ఉన్నారు. కూర్చోడానికి సీటు లేదు.. కనీసం నిలబడడానికి కూడా చోటు లేకుండా ప్రయాణికులు ఉన్నారు. దీంతో ఆ మహిళ పుట్‌బోర్డు ప్రయాణం చేసింది. కూకట్‌పల్లి బస్టాప్‌లో ఆ మహిళ ప్రమాదవశాత్తు బస్సులో నుంచి కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బస్టాపులో ఉన్న ప్రయాణికులు వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు కాలు విరిగిందని తెలిపారు. మహిళలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు ప్రయాణం వారి ప్రాణాల మీదకు తీసుకువచ్చిందంటూ అక్కడున్న ప్రజలు మండిపడ్డారు. ప్రయాణికులకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. బస్సుల సంఖ్య ఎక్కువగా లేకపోవడంతో మహిళా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

ఘట్‌కేసర్-లింగంపల్లి ఎంఎంటీఎస్ రైలు ప్రారంభం

ఘట్‌కేసర్‌లో ఎంఎంటీఎస్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి,అధికారులు

ఘట్‌కేసర్, మార్చి 5: ఘట్‌కేసర్ నుంచి లింగంపల్లి వరకు ఎంఎంటీఎస్ రైలును మంగళవారం అధికారులు, ప్రజా ప్రతినిధులు జెండా ఊపి ప్రారంభించారు. సంగారెడ్డి పటేల్‌గూడలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రారంభించగా, ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి, రైల్వే శాఖ డీఆర్ఎం బర్తేజ్ కుమార్‌కు లేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు. చైర్‌పర్సన్ పావనీ జంగయ్య యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఘట్‌కేసర్ నుంచి ప్రారంభించిన ఎంఎంటీఎస్ సేవలు సికింద్రాబాద్ మీదుగా లింగంపల్లి వరకు చేరే విధంగా రైల్వే శాఖ నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యే మల్లారెడ్డి రైల్వే డీఆర్ఎం బర్తేజ్ కుమార్‌కు లేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

HOME TUTIONS

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

PLOT FOR SALE

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

యాదాద్రి To భద్రాచలం హైవే

★వరంగల్ హైవే భువనగిరి మండలే HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

HOUSE FOR SALE

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

★Independent House for Sale at Hyderguda, Attapoor, G+1, 200 Sq.Yds., Shivanagar, Near PVNR Express Way Pillar No. 154. Contact: 9581649523. NT-319770

WANTED

★Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073. NT-311802-All

FIELD SUPPORT ENGINEERS

★Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

CHANGE OF NAME

★I, POOL KAVARE, W/o. Madan Singh Rathore, R/o. Plot No. 194, 195/112, Gautam Nagar, Nandri, Jodhpur-342 027 have Changed My Name to PHOOL KANWAR. NT-32826

★I, MOHAMMED ABBAS HUSSAIN, S/o. Mohammed Ilyas Hussain, R/o. House No. 3/2/148, Sawaran Street, Karimnagar, Telangana-505 001, declare that My Name has been wrongly mentioned as Md ABBAS HUSSAIN and My Father's Name as Md ILYAS HUSSAIN in My 10th & 12th Marksheet. The actual Name of mine is MOHAMMED ABBAS HUSSAIN and My Father's actual Name is MOHAMMED ILYAS HUSSAIN which may be amended accordingly. NT-52738

★I, MUBEEN BI SHAIK, W/o. Mazhar Ali Mohammed, R/o. H.No. 3-1-462, Bahadurguda, L.B.Nagar, Rangareddy, Hyderabad-500 074, TS. I intend to recorrect My Name in My Sons MOHAMMED AZHAN ALI Passport as SHAIK MUBEENA BI for future purposes. NT-328078

★I, SANCHITA SINGH UPPAL, D/o. Jatinder Singh Paul, R/o. Flat No. 405, Shreyas Apartments, P.G. Road, Secunderabad-500 003 have Changed My Name from SANCHITA PAUL to SANCHITA SINGH UPPAL on account of Marriage for all purposes. NT-96802

CHANGE OF NAME

★I, SHAIK ABUBAKAR, R/o H.No: 11-3-22, Mallepally, Hyderabad-500 001, Passport bearing No. M5959747. Hereby Change My Name SHAIK ABUBAKER to SHAIK ABUBAKAR for all future purposes. NT-311850

★నేను భరత్ ఓజా, S/o. విష్ణు ప్రసాద్ ఓజా, R/o. 5-5-950/1, 2వ అంతస్తు, హిందీ నగర్, గోషామహల్, హైదరాబాద్, T.S. పేరును భరత్ కుమార్ విష్ణు ప్రసాద్‌గా భరత్ ఓజాగా మార్చారు. అందుకే నేను పైన పేర్కొన్న విధంగానే పిలిచాను. NT-328081

LOST

★I, MOHAMMED MINHAJUDDIN, S/o. Late Mohammed Sharfuddin, R/o. H.No. 9-11-178/A, Jinsi Bazar, Golconda, Hyd. On 02-03-2024 while passing from City College, Purana pool to Nampally Rly. Station on the way at Begum Bazar Chatri found missing of Agreement of Sale General Power of Attorney Document No. 9468/2008. Anyone found, Call me: 9393666366. NT-319986

★I, C.SOPHIA REDDY, D/o. Late C.C.Reddy, regrettably declare that: During the renovation of My Residence, rightful Ownership Original Sale Deed 1714/1993, Rectification Deed 1111/2007 pertaining to Flat No. 409, Lumbini Enclave, Punjagutta, Hyderabad have been misplaced and permanently Lost. If found, kindly Contact: C.Sophia Reddy, 9848054763, will be rewarded well. NT-311857

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజ్‌గిరి, E.C.I.L.: 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
బిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కబ్జాదారులను వదలొద్దు..

సున్నం చెరువులో కబ్జాకు గురైన స్థలాన్ని పరిశీలించిన అనంతరం అధికారులకు వివరిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మాదాపూర్, మార్చి 5: అక్రమ కట్టడాలు, కబ్జాలు చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకొని చెరువులను పరిరక్షించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మాదాపూర్ సున్నం చెరువులోని సర్వే నంబర్ 16లో కొంత మంది వ్యక్తులు రాత్రికి రాత్రి మట్టి పోసి కబ్జా చేపట్టేందుకు యత్నిస్తుండగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, ఇరిగేషన్, రెవెన్యూ, జీహెచ్‌ఎంసీ, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కబ్జాకు గురైన స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సున్నం చెరువు పరిధిలోని ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌ను మట్టితో పూడ్చి అక్రమంగా ప్రహరి నిర్మించి, కట్టడాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో జరుగుతున్న నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ సీఈ, సైబరాబాద్ సీపీలకు లేఖ రాశారు. జైహింద్‌రెడ్డి అనే వ్యక్తి తప్పుడు పత్రాలు సృష్టించి చెరువులను కబ్జా చేస్తున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇకనైనా అధికారులు మేల్కొని అక్రమ కట్టడాలు కూల్చివేసి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ వేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ నరేందర్, ఏఈ లక్ష్మీ నారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ రాజ్ కుమార్, జీహెచ్‌ఎంసీ అధికారులు డీఈ ఆనంద్, ఏఈ రంజిత్‌తో పాటు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, సహదేవ్, సాయి హరికృష్ణ ఉన్నారు.

ఇంటర్ విద్యార్థినికి లెక్చరర్ వేధింపులు

ఆందోళనకు దిగిన విద్యార్థి సంఘం

దుండిగల్, మార్చి 5: ఇంటర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన అధ్యాపకుడిపై కేసు నమోదు చేయాలంటూ ఎన్‌టీవీఎస్ (నవ తెలంగాణ విద్యార్థి శక్తి) నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం సదరు కళాశాల క్యాంపస్ ఎదుట విద్యార్థి సంఘం నేతలు ఆందోళనకు దిగారు. బాచుపల్లిలోని ఓ కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువున్న విద్యార్థిని సోమవారం సనత్‌నగర్‌లోని పరీక్షా కేంద్రానికి కళాశాల ఏర్పాటు చేసిన బస్సులో వెళ్లింది. తిరిగి కళాశాలకు బస్సులో వస్తుండగా విద్యార్థులకు తోడుగా వెళ్లిన అధ్యాపకుడు మహేశ్ సదరు బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. బాధిత విద్యార్థిని ప్రతిఘటించడంతో పాటు విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపింది. మంగళవారం కళాశాల ఎదుట వారు ఆందోళనకు దిగారు. దీంతో మహేశ్‌తో పాటు క్యాంపస్ ఇన్‌చార్జి బ్రహ్మయ్యను విధుల్లోంచి తొలగించారు. అనంతరం బాచుపల్లి సీఐ ఉపేందర్‌ను కలిసి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని కోరారు. అయితే ఈ ఘటనకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఎల్సీలు ఇవ్వాలని సీఎండీకి వినతి

సిటీబ్యూరో, మార్చి 5(నమస్తే తెలంగాణ): కొత్త విద్యుత్ లైన్లు వేసిన చోట గ్రిడ్‌కు అనుసంధానం చేసేందుకు ఎల్సీ ఇవ్వకపోవడంతో పనులు పెండింగ్‌లో పడుతున్నాయని, తమ విజ్ఞప్తిని పరిశీలించి ఎల్సీ (లైన్ క్లియరెన్స్) ఇవ్వాలని విద్యుత్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. ఖైరతాబాద్‌లో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీఎస్ఎస్‌పీడీసీఎల్) సీఎండీ చైర్మన్ ముషారఫ్ ఫరూఖీకి కాంట్రాక్టర్లు తమ సమస్యలను మంగళవారం వివరించారు. కాంట్రాక్టర్లు పనులు నిర్వహించిన చోట విద్యుత్ శాఖ నుంచి లైన్ క్లియరెన్స్ ఇవ్వకపోవడం వల్ల కొత్తగా విద్యుత్ వినియోగదారులకు సరఫరాను చేయలేని పరిస్థితి నెలకొందని, ఈ విషయాన్ని పరిశీలించి ఎల్సీలు ఇవ్వాలని కాంట్రాక్టర్లు కోరారు. సీఎండీని కలిసిన వారిలో విద్యుత్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్, కాంట్రాక్టర్లు నక్క యాదగిరి, భరత్ రెడ్డి, సలావుద్దీన్, మహేందర్, అహుల్య, పుల్లారావులు ఉన్నారు.

ట్రేడింగ్ పేరుతో సైబర్ చీటర్స్..

సిటీబ్యూరో, మార్చి 5 (నమస్తే తెలంగాణ): ఓ రిటైర్డు రైల్వే ఉద్యోగిని మూడేండ్లుగా సైబర్‌నేరగాళ్లు మోసం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఇదంతా మోసమని గుర్తించి సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సికింద్రాబాద్ ప్రాంతానికి చెందిన ఓ రైల్వే రిటైర్డు ఉద్యోగికి 2021లో సైబర్‌నేరగాళ్లు వాట్సాప్‌లో తాము ట్రేడింగ్ చేస్తూ బంగారం, వెండి, వజ్రాల్లో పెట్టుబడులు పెడుతామంటూ పరిచయమయ్యారు. నెల వారీగా కొంత మొత్తంలో పెట్టుబడి పెడుతూ వెళ్తే భారీ లాభాలు ఇప్పిస్తామంటూ నమ్మించారు. నమ్మిన బాధితుడు వాళ్లు చెప్పినట్లే నెలకు కొంత మొత్తంలో వాయిదాల పద్ధతిలో చెల్లిస్తున్నాడు. ఇలా ఆయన ఒక వెబ్‌సైట్‌లో తన పెట్టుబడులు, వాటి లాభాలను స్క్రీన్‌పై చూస్తున్నాడు. భారీగా లాభాలు కన్పిస్తున్నాయి.దీంతో ఆయన సైబర్‌నేరగాళ్లు చెప్పే మాటలు వింటూ తన సేవింగ్స్, నెలవారీగా వచ్చే పెన్షన్ డబ్బులను ట్రేడింగ్‌లో మూడేండ్లుగా కోటి రూపాయలు పెట్టుబడి పెడుతూ వెళ్లాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆరా తీశారు. వెబ్‌సైట్‌ను పరిశీలించగా ఇదంతా మోసమని గుర్తించి సీస